జిన్నారంలో బడ్జెట్ ప్రతులతో నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

బడ్జెట్ ప్రతుల దహనం

జిన్నారం, జూలై 27: బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంపై దివ్యాంగులు నిరసన వ్యక్తం చేశారు. దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిన్నారం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిన్నారం తహసీల్ కార్యాలయం ఎదుట బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షురాలు జయలక్ష్మి, కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం సరైంది కాదన్నారు. బడ్జెట్‌ను సవరించి ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలు, రాజు, సత్యనారాయణ, కృష్ణ, నవీన్‌చారి, శ్రీకాంత్, నర్సింహా, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

వనమహోత్సవంలో మొక్కలు నాటిన గ్రామస్తులు, యువకులు

సంగారెడ్డి, జూలై 27: ప్రభుత్వం మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం శుభపరిణామమని, నాటిన మొక్కలను సంరక్షిస్తేనే భవిష్యత్ మనుడగ సాధ్యమవుతుందని బీఆర్ఎస్ నాయకుడు సందీప్‌కుమార్ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ఇరిగిపల్లి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు నాటాలని గత ప్రభుత్వం సూచించడంతో తెలంగాణంలో పచ్చని వాతావరణం సంతరించుకొని వర్షాలు పడుతున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి ఫలాలను అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయ, ఫీల్డ్ అసిస్టెంట్ నాగగౌడ్, నీరడి చక్రధర్, తలారి అశోక్, రాజేశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

గుమ్మడిదల, జూలై 27: బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేశారు. శనివారం మండలంలోని అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఊర్మిళాదేవి, సువర్చల, కృష్ణమూర్తిలకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు పలికారు. ప్రమోషన్‌పై పాఠశాలకు వచ్చిన శ్రీనివాస్‌రావు, షరీఫ్, కమ్రొద్దీన్, హరీశ్‌కుమార్, పరిమళ, శోభారాణిలకు హెచ్ఎం గోపాల్ స్వాగతం పలికారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తునిస్తున్న తోటి ఉపాధ్యాయులు

అయ్యమ్మ చెరువులో చెత్త డంపింగ్

గడ్డపోతారం అయ్యమ్మ చెరువులో చెత్త దిబ్బ

జిన్నారం, జూలై 27: గడ్డపోతారం అయ్యమ్మ చెరువు చెత్త డంపింగ్‌కు కేంద్రంగా మారింది. ఇప్పటికే పరిశ్రమల రసాయన వ్యర్థాలతో చెరువు పూర్తిగా కలుషితం అయ్యింది. చెరువు నీళ్లు ఏ అవసరాలకు వాడుకోలేని దుస్థితి. చెరువులోకి రసాయన వ్యర్థాలు రాకుండా కట్టడి చేయాలని ఓ పక్క గ్రామస్తులు ఫైట్ చేస్తుంటే గ్రామ పంచాయతీలోని చెత్తను ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా చెరువులోకి తీసుకొచ్చి పారేస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో డంప్‌యార్డు నిర్మించినప్పటికీ వినియోగించడం లేదు. రోజురోజుకూ చెత్త కొండలా పేరుకుపోతున్నది. అధికారులు గుర్తించి పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి

న్యాల్‌కల్, జూలై 27: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మామిడ్గి గ్రామ శివారులోని ఎస్ఎస్వీ కాన్వెషన్ హాలులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలం దరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు శివాజీ రావుపాటిల్, మండల నాయకులు ఓంకర్ యాదవ్, పాండురంగారావుపాటిల్, బస్వరాజ్‌పాటిల్, ఏక్‌నాథ్‌రావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

కోహీర్, జూలై 27: స్థానిక సంస్థల ఎన్నికల నాటిని బీజేపీని మరింత బలోపేతం చేద్దామని బీజేపీ కన్వీనర్ జగన్ అన్నారు. శనివారం మండలంలోని కవేలి గిరిజా మహాలింగ సంగమేశ్వరాలయ ఆవరణలో మండల అధ్యక్షుడు వైద్యనాథ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ పటిష్టానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకుడు భాస్కర్, సతీశ్, నర్సింహులు, శంకర్‌రెడ్డి, సుభాశ్‌రెడ్డి, కిష్టయ్య, దాజేందర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నిజాంపేట్, జూలై 27: రైతు బీమా పథకానికి అర్హులైన రైతులు ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో వంశీకృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. పట్టా పాస్‌బుక్ కొత్తగా పొందినవారు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు ఏమైనా తప్పులుంటే జూలై 30 లోగా సవరించుకోవాలని సూచించారు. దరఖాస్తున ఫాం, పట్టాదారు పాస్ బుక్, లేదా డిజిటల్ సంతకం అయిన డీఎస్ పేపర్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు అందించాల్సి ఉంటుందని తెలిపారు. 18 నుంచి 59 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న రైతులు బీమా చేసుకోవడానికి అర్హులనపి పేర్కొన్నారు.

వేలంపాటలో 'రింగ్'రాజాలు

- మున్సిపల్ పరిధిలోని 12 దుకాణాలను వేలం
- 'రింగ్'గా ఏర్పడిన 73 మంది వ్యాపారులు
- మూడేండ్లకు 44.71 లక్షల ఆదాయం
- భారీగా ఆదాయం కోల్పోయిన మున్సిపాలిటీ



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, కమిషనర్

అందోల్, జూలై 27: అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని దుకాణాలను అద్దెకు ఇవ్వడం కోసం శనివారం నిర్వహించిన వేలం పాటలో వ్యాపారులు రింగ్‌గా ఏర్పడడంతో భారీగా ఆదాయం కోల్పోవాల్సి వచ్చింది. శనివారం వేలం నిర్వహించాలని అధికారులు నిర్ణయించగా.. ఓ రోజు ముందు(శుక్రవారం) రహస్యంగా సమావేశమైన వ్యాపారులు 'రింగ్' రాజాలుగా ఏర్పడ్డారు. అద్దెల కోసం వేలంపాటలో పోటీ పడొద్దని నిర్ణయించుకున్నారు. అనుకున్న విధంగానే దుకాణాల కోసం ప్రభుత్వ ధర కంటే అదనంగా రూ.500 నుంచి రూ.600 వరకు మాత్రమే పాడి సైలెంట్ అయ్యారు. ఈ విషయంపై మున్సిపల్ కౌన్సిలర్ చిట్టిబాబు సమావేశంలో గట్టిగా నిలదీశారు. మున్సిపల్ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని, వ్యాపారులందరూ రింగ్‌గా ఏర్పడి ఆదాయానికి గండి కొట్టడం సరికాదన్నారు. జోగిపేటలో ఒక్కో దుకాణం అద్దె రూ.20 వేల నుంచి రూ.30 వేలు పలుకుతుందని, కానీ వేలంపాటలో వ్యాపారులు ఏకమై రూ.10 వేలకు దుకాణాలు పాడడం సరికాదన్నారు.

పది దుకాణాలకు పెరగని వేలం

మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య అధ్యక్షతన కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో శనివారం 12 దుకాణాలకు వేలంపాట నిర్వహించారు. ఒక్కో దుకాణానికి నెలసరి అద్దె రూ.10 వేలు ప్రభుత్వ ధర నిర్ణయించి వేలంపాట నిర్వహించగా 9వ నంబర్ దుకాణానికి ఎవరూ ముందుకు రాలేదు. మిగతా 11 దుకాణాలకు వేలం పాట నిర్వహించగా రింగ్‌గా ఏర్పడ్డారు. 2వ నంబర్ దుకాణాన్ని మాత్రమే రూ.19,300కు అరుణ్‌తేజాగౌడ్ దక్కించుకున్నాడు. మిగతా 10 దుకాణాలు రూ.10 వేల నుంచి రూ.10,700 వరకు మాత్రమే వేలంపాట పాడారు. దీంతో ఆ ధరకే అధికారులు దుకాణాలను వ్యాపారులకు కేటాయించారు. మూడు సంవత్సరాలకు దుకాణాల అద్దెల రూపంలో వేలంపాటలో రూ.44.71 లక్షల ఆదాయం మున్సిపాలిటీకి సమకూరింది. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ దుకాణాలను పొందిన వ్యాపారులు మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించినా, నెలనెలా అద్దెలు సరిగా చెల్లించకపోయినా... దుకాణాలు పొందిన వ్యక్తులు కాకుండా ఇతరులకు వ్యాపారాల కోసం దుకాణాలు ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, డాకూరి శంకర్, కోఆప్షన్ సభ్యుడు ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌కు సిద్ధం కావాలి

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 27: పాఠశాల స్థాయి క్రీడలకు సిద్ధం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయి క్రీడలకు సిద్ధం కావాలని సూచించారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఆటల పోటీల కోసం మండల, జిల్లా స్థాయిలో ఎప్పుడు నిర్వహించుకోవాలనే అంశంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి అమూల్యమ్మ, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పాట్ కౌన్సెలింగ్

హత్నూర, జూలై 27: మండల కేంద్రమైన హత్నూరలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఆర్సీఓ భీమయ్య తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 13 గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీలుగా ఉన్న 510 సీట్లను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేసినట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా పదో తరగతిలో వచ్చిన మార్కుల గ్రేడింగ్ ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భిక్షమయ్య, వివేకానంద, సుధాకర్ ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 27: విద్యార్థినులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని వైద్యులు డాక్టర్ లలిత పేర్కొన్నారు. శనివారం స్థానిక సెయింట్ ఆంథొనీస్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ విజయ్‌కుమార్, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ ఫరాజ్ జీషాన్, ప్రిన్సిపాల్ జవహర్, అకాడమిక్ కౌన్సిలర్ డాక్టర్ కృష్ణకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఏర్పాటుకు క్షేత్ర పరిశీలన

జిన్నారం, జూలై 27: ఖాజీపల్లిలోని జీఎంఆర్ కాలనీలో శనివారం చైల్డ్ వెల్ఫేర్ జిల్లా అధికారి లలితాకుమారి పర్యటించారు. కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు సాధ్యాసాధ్యాలను సీడీపీవో చంద్రకళ, సూపర్‌వైజర్ మీరాబాయి, కవితతో కలిసి పర్యవేక్షించారు. మౌలిక వసతులు కల్పిస్తే అంగన్‌వాడీ ఏర్పాటుకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. మాజీ ఎంపీటీసీ భార్గవ్, ఆంజనేయులు, కుమార్‌యాదవ్, సురేశ్, ప్రతిభ, తులసీ, లక్ష్మి, ప్రసన్న, జోత్స్న పాల్గొన్నారు.

ప్రజా సేవలో ముందుంటా..

మునిపల్లి, జూలై 27: ప్రజా సేవలో ఎప్పుడూ ముందుంటానని కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు రాణి అన్నారు. మండల పరిధిలోని కల్లపల్లి-బేలూర్‌లో 45 క్రితం బోరు మోటర్ పాడయింది. దీంతో తాగు, రోజువారీ అవసరాల కోసం గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎంతకూ పట్టించుకోకపోవడంతో స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, సొంత నిధులు రూ.35 వేలతో మరమ్మతులు చేయించినట్లు తెలిపారు.

నేడు కంటి వైద్య శిబిరం

కోహీర్, జూలై 27: జహీరాబాద్ పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గడ్డం జనార్దన్ తెలిపారు.

'జేఎన్‌టీయూ'పై ఆరోపణలు తగవు

మాట్లాడుతున్న జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ

చౌటకూర్, జూలై 27: డబ్బులిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేయడం తగదని సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ అన్నారు. శనివారం వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావుతో కలిసి మాట్లాడారు. కొంతకాలంగా అదేపనిగా కొందరు కళాశాలపై, తనపై లేనిపోని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్ల కోర్సు పూర్తి చేసిన వారు నో డ్యూ సర్టిఫికెట్ సమర్పించాల్సిందేనని తెలిపారు. కళాశాలలో అకాడమిక్, ట్యూషన్, స్పెషల్ ఫీజు, హాస్టల్ సెక్షన్, ఎగ్జామినేషన్ బ్రాంచి, గ్రంథాలయం, హెచ్ వోడీ, క్రీడలు, ప్లేస్‌మెంట్స్ సెల్, రవాణా తదితర విభాగాలకు సంబంధించి నోడ్యూ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుందన్నారు. కళాశాల తన జేబు సంస్థ కాదని, ప్రభుత్వానికి చెందిన విద్యా సంస్థ అని పేర్కొన్నారు. ప్రతీ పైసకు లెక్కా పత్రం ఉంటుందన్నారు. రెగ్యులర్ స్టాఫ్ అంతగా లేకపోయినప్పటికీ, కాంట్రాక్టు ఫ్యాకల్టీతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. కూకట్‌పల్లి జేఎన్‌టీయూ, ఉస్మానియా యూనివర్సిటీ తర్వాత సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూలోనే అడ్మిషన్లు అధికంగా తీసుకుంటున్నామన్నారు. కళాశాలపై, తనపై జరుగేదంతా తప్పుడు ప్రచారమే అన్నారు. సమావేశంలో ఈనీఈ హెచ్‌మోడీ రజనేశ్, మెకానికల్ హెచ్ వోడీ ప్రసన్నలక్ష్మీ పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి

నివాళులర్పిస్తున్న విద్యార్థులు, నాయకులు

పటాన్‌చెరు, జూలై 27: భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్‌మెన్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని పటాన్‌చెరులో ఘన నివాళులర్పించారు. శనివారం పటాన్‌చెరు ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువతరం ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌చారీ, మాజీ వార్డ్‌మెంబర్ నవీన్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ అశోక్, శ్రీనివాస్, పృథ్వీరాజ్, శ్యామ్, చందు, నారాయణ, పోచారం కృష్ణ, లక్ష్మయ్య, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ అజ్మత్, అజ్జు, రాజు, గొల్ల కృష్ణ, మిల్క్‌రాజు, జయశ్రీ, ఉమ ఉన్నారు.

ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు

కంది సెంట్రల్ జైల్‌లో వంటలను పరిశీలిస్తున్న జడ్జి రమేశ్

కంది, జూలై 27: అవసరమున్న ఖైదీలకు ఉచిత న్యాయ సేవలందిస్తామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్ పేర్కొన్నారు. శనివారం కందిలోని సెంట్రల్ జైల్‌ను ఆయన సందర్శించారు. జైల్‌లోని వంటశాల, ఖైదీల వసతి తదితర వాటిని పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి వివరాలు తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత సేవలందించి న్యాయం చేస్తామన్నారు. క్షణికావేశంలో తప్పులు చేసి జైలు జీవితం గడుపుతున్నారని, బయటకు వెళ్లిన తర్వాత మరో తప్పు చేయకుండా మంచి జీవితం గడపాలని ఆకాంక్షించారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. జైలు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో వన మహోత్సవం

బొల్లారం, జూలై 27: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం వన మహోత్సవాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతకు ఖాళీస్థలాల్లో ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, భార్గవి, పీడీ శశిరేఖ, మున్సిపల్ సిబ్బంది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోనం.. వైభవం

గుమ్మడిదల, జూలై 27: ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని దుర్గమ్మ తల్లి జాతర కనుల పండుగా జరిగింది. శనివారం గుమ్మడిదల గ్రామంలో గ్రాస్తులందరూ కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. యువకులు తొట్టెలను, గొర్రె పోతులతో ఫలహారం బండ్లను ఊరేగింపు వచ్చి బోనం సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

గోరింటాకు వేడుకలో ఆర్యవైశ్య సంఘం మహిళలు

మైదాకు మురిపెం

కోహీర్, జూలై 27: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో శనివారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ మాసంలో గోరింటాకు పెట్టుకుంటే అంటురోగాల బారిన రాకుండా ఉండడంతోపాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గౌరీదేవికి ప్రీతి కావడంతో గోరింటాకు వేడుకలు నిర్వహించామని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు కల్పన, ప్రధాన కార్యదర్శి పద్మ, బెజుగం ప్రమీల, నవనీత, సుప్రియ, లత, వీరమణి, సంఘం అధ్యక్షుడు బెజుగం రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, అల్లాడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలో ప్రమాదం.. కార్మికుడు మృతి

ప్రమాద స్థలిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, తదితరులు

పటాన్‌చెరు, జూలై 27: పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో కార్మికుడు గాయాలపాలై మృతి చెందాడు. శనివారం పటాన్‌చెరు పట్టణంలో నవరత్న అలాయ్ క్యాస్టింగ్ కార్మాగారంలో ప్రమాదం జరిగింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన సంతోష్(43) తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌ను సంప్రదించారు. స్పందించిన కార్పొరేటర్ నవరత్న అలాయ్‌కాస్టింగ్ కార్మాగారం యాజమాన్యంతో చర్చించి ఆన్ డ్యూటీలో మరణించిన కారణంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లించేందుకు, అంత్యక్రియలు నిర్వహించేందుకు రూ.50 వేలు నగదు ఇచ్చేందుకు అంగీకరించారు. అనంతరం మెట్టు కుమార్‌యాదవ్ రూ.పదివేలు ఆ కుటుంబానికి అందజేసి ఔదర్యం చాటుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌చారి, తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓపెన్ స్కూల్ షెడ్యూల్ విడుదల

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 27: ఓపెన్ స్కూల్ విధానంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివేందుకు షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు శనివారం ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు ఆగస్టు 8 నుంచి సెప్టెంబర్10వ తేదీ వరకు ప్రవేశ గడువు ఉందని విధించారని తెలిపారు. పదో తరగతి ప్రవేశానికి సంబంధించి ఓసీ పురుషులకు రూ.1,400, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పురుషులు, మహిళలకు రూ.1,000, ప్రాస్పెక్టస్ ఖరీదు రూ.150, ఆన్‌లైన్ చార్జీలు అదనంగా ఉంటాయని వివరించారు. ఇంటర్మీడియట్‌కు సంబంధించి ఓసీ పురుషులకు రూ.1,500, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పురుషులు, మహిళలకు రూ.1,200, ప్రాస్పెక్టస్ ఖరీదు రూ.300, ఆన్‌లైన్ చార్జీలు అదనంగా ఉంటాయని పేర్కొన్నారు. అధ్యయన కేంద్రాల్లో నిర్ణీత ఫీజు కంటే అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అడ్మిషన్ ఫీజును టీఎస్ ఆన్‌లైన్, మీ సేవా ద్వారా చెల్లించి రసీదు పొందాలని సూచించారు. వివరాలకు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి(8008403635)ని సంప్రదించాలని సూచించారు.

కాలేజీ బ్యాగు, చెప్పలు కొనివ్వలేదని..

అమీన్‌పూర్, జూలై 27: కాలేజీ బ్యాగు, చెప్పులు కొనివ్వలేదని కలత చెందిన ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన అమీన్‌పూర్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నర్సింగ్‌రాడెం రాజీవ్ గృహకల్ప నందు నివాసం ఉండే జావిద్ కూతురు జరీనా బేగం(18) తనకు చెప్పులు, కాలేజీ బ్యాగు ఇప్పించలేదని కలత చెంది తన గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తహసీల్ ఎదుట ఆత్మహత్యాయత్నం

ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన దర్జి లక్ష్మి

చౌటకూర్, జూలై 27: మండల పరిధిలోని సరాఫ్‌పల్లి గ్రామానికి చెందిన దర్జి మల్లేశం కొన్నేండ్ల క్రితం మృతి చెందాడు. మల్లేశం భార్య లక్ష్మి తనకు తెలియకుండానే అత్తా, మామలు భూమి విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం మండల కేంద్రమైన చౌటకూర్ తహసీల్ కార్యాలయం ఎదుట కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. లక్ష్మి అత్తామామలతో కాకుండావేరే చోట నివాసం ఉంటున్నది. వీరికి గ్రామంలో 8 గుంటల భూమి ఆమె అత్త దర్జి అనసూయ పేరు మీద ఉంది. ఆ భూమిని అమ్మేందుకు శనివారం అత్తామామలు తహసీల్ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న దర్జి లక్ష్మి తనకు తెలియకుండా భూమిని రిజిస్ట్రేషన్ చేయొద్దంటూ తహసీల్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో రిజిస్ట్రేషన్ చేయకుండానే వెళ్లిపోయారు. అనంతరం సిబ్బందికి లక్ష్మి వినతిపత్రం ఇచ్చింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అద్దెకు బిల్డింగ్ కావలెను

సంగారెడ్డి మెయిన్ రోడ్డులో నర్సింగ్ హోమ్, హాస్పిటల్ కొరకు గ్రౌండ్ ఫ్లోర్ 2000 Sft నుండి 5000 Sft వరకు అద్దెకు కమర్షియల్ స్పేస్ కావలెను.

9949644703

WATER PROOFING

★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.

NT-326124

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE AT : ZAHEERABAD.
O.S.No. 254 OF 2021

Between:
Hanmamma and others
...Petitioners /Plaintiffs
AND
Yadaiah & another
...Respondents/ Defendants

PUBLIC NOTICE

As per the order of the Hon'ble Junior civil Judge Court at Zaheerabad vide in I.A.No. Of 2024 in O.S.No 254 of 2021, the following person is parties as defendants No.1 & 2.

To,
D1: Yadaiah S/o Narayana, Aged about 50 Years, Occ: Agriculture, R/o Mamidipally Village, Raikode Mandal, Sangareddy District, Telangana State.
**D2: Pendala